577) ఆహిరినాట/కాపీ

ప॥ నీవేల లేదనేవు నీ సతితోను । కావరించి పడుగాక కాదనకుమికను ॥

చ॥ మచ్చికలు చల్లుచు నీతో మాటలాడి నీకు నేడు । ఇచ్చకము నెరపదా ఇందాకను ॥
అచ్చమైన ఆపెనే పో అన్న సుద్దులెల్లా నేను । ముచ్చటగా మరియేల మూసి దాచే విపుడు ॥

చ॥ వీడెమిచ్చి నీతోను వేసాలు వేసుకొంటా । యీాడ నిట్టే వుండదా యిందాకను ।
యేడనైనా గాని యాపె నిన్నిటా నే దిట్టితిబో । ఆడనీ వాదు లేటికి అణచేవు యిపుడు ॥

చ॥ సరి నిన్ను గాగలించి సరసములాడు కొంటా । యిరవుకొని వుండదా ఇందాకను ।
అరిది శ్రీవేంకటేశ ఆపెనే పో కొసరితి । గరిమ మమ్మేల వొక్కటిసేసే విపుడు ॥